## సమస్యల పరిష్కారానికి కృషి



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ కంది శైలజ

ఉస్మానియా యూనివర్సిటీ: స్థానిక ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ అన్నారు. డివిజన్ పరిధిలో ఎల్.ఎన్ నగర్ నాలా బ్లాకేజ్ పనులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ప్రజలకు ఏ విధంగా ఇబ్బంది లేకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, ఏఈ లావణ్య, బాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణీ..




కంటోన్మెంట్ ఒకటో వార్డు న్యూ బోయిన్పల్లి బాపూజీ నగర్‌లోని రాజయోగ మెడిటేషన్ కేంద్రం వద్ద ప్రజాపితా బ్రహ్మకుమారి ఈశ్వరి విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్ఎస్ యువ నాయకులు టింకు గౌడ్‌తో కలిసి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, బీకే ఉమా తదితరులు పాల్గొన్నారు. *– బొల్లారం, ఏప్రిల్ 8*

## ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

బొల్లారం, ఏప్రిల్ 8: రాష్ట్ర ప్రభుత్వం హామీలు ఇచ్చి అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద విమర్శించారు. మంగళవారం బోర్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. కంటోన్మెంట్ బోర్డు గతంలో ఎన్నడూ లేని విధంగా బైలాస్ విధానానికి ఆమోదం తెలుపడం సంతోషకరమన్నారు. దీంతో ప్రజలకు మేలు చేకూరుతుందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న టీపీటీ బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. కంటోన్మెంట్‌కు ప్రత్యేకంగా రూ.కోటి నిధులు కేటాయించాలని ఎంపీని కోరినట్లుగా వెల్లడించారు. అదేవిధంగా బోయినపల్లి శిథిలావస్థలో ఉన్న నేతాజీ పాఠశాల భవనాన్ని తొలగించి, నూతన భవనం నిర్మించేందుకు కృషి చేయాలని కోరినట్లుగా తెలిపారు. సమావేశంలో మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం



కంటోన్మెంట్ ఏడో వార్డు పరిధిలోని లాల్‌బజార్ బస్ స్టాప్ వద్ద నాగినేని సరితా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే శ్రీ గణేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎండాకాలం నేపథ్యంలో ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. మానవసేవే మాధవ సేవ అనే స్ఫూర్తితో ప్రతిఒక్కరూ సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నీరజ్, రేమండ్ సంతోశ్ యాదవ్, వైష్ణవి, భిక్షపతి రెడ్డి, సామ్సన్ రాజ్, మారుతీ గౌడ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. *– బొల్లారం, ఏప్రిల్ 8*

## గుర్తుతెలియని వాహనం ఢీకొని విద్యార్థి మృతి

కవాడిగూడ, ఏప్రిల్ 8:వాకింగ్ కోసం ట్యాంక్‌బండ్‌పైకి వచ్చిన ఓ విద్యార్థి వాకింగ్ పూర్తి చేసుకొని ఇంటికి తిరిగి వెళ్తుండగా.. గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో తలకు తీవ్రగాయాలు కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. దోమలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ట్యాంక్‌బండ్‌పై ఉన్న 'లవ్ హైదరాబాద్' వద్ద ఈ సంఘటన చోటుచేసుకున్నది. దోమలగూడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన ప్రకారం.. మల్లేపల్లికి చెందిన మహ్మద్ సాదుద్దీన్(22)డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్నాడు. ప్రతిరోజూ సాదుద్దీన్ మల్లేపల్లి నుంచి ట్యాంక్‌బండ్‌కు వచ్చి వాకింగ్ చేస్తుంటాడు. మంగళవారం ఉదయం సాదుద్దీన్ మల్లేపల్లి నుంచి తన ద్విచక్ర వాహనంపై ట్యాంక్‌బండ్‌కు వాకింగ్‌కు వచ్చాడు. వాకింగ్ ముగించుకొని తిరిగి వాహనంపై రాణిగంగ్‌వైపునకు వెళ్తుండగా..లవ్ హైదరాబాద్ వద్దకు చేరుకోగానే వెనుకాల నుంచి వేగంగా వచ్చిన ఫోర్‌వీలర్ వాహనం ఢీకొట్టింది. దీంతో సాదుద్దీన్ చెయ్యి విరిగి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సాదుద్దీన్‌ను గాంధీ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో చికిత్స నిమిత్తం తిరిగి ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సాదుద్దీన్ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. సాదుద్దీన్ తండ్రి సిరాజుద్దీన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. సాదుద్దీన్‌ను ఢీకొన్న గుర్తుతెలియని వాహనం కోసం సీసీ ఫుటేజ్‌తోపాటు ఇతర వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.

# వంతెనపై చకచక..దిగితే కిటకిట

### ఇందిరాపార్క్ సమీపంలో నిత్యం ట్రాఫిక్ రద్దీ

### తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



ఇందిరాపార్క్ వద్ద ట్రాఫిక్ జామ్

ముషీరాబాద్, ఏప్రిల్ 8: స్టీల్ వంతెన మీదుగా వడివడిగా సాగిపోయిన వాహనాలు ఇందిరా పార్కుకు రాగానే బ్రేకులు పడుతున్నాయి. స్ట్రీలు వంతెన దిగుతూనే నిత్యం ట్రాఫిక్ జామ్ చిక్కుకుపోతున్నారు. ఉదయం సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ జామ్ సమస్య తలెత్తుతుంది. ఇందిరా పార్క్ నుండి తెలుగు ట్యాంక్ బండ్ వరకు నిత్యం ట్రాఫిక్ జాం సమస్య తలెత్తుతుంది. సిలువంతెన నిర్మించిన అధికారులు ఇందిరా పార్క్ నుండి ట్యాంక్ బండ్ వరకు రోడ్డు విస్తరణ చేపట్టకపోవడంతో ట్రాఫిక్ జామ్ సమస్య తలచుతుంది. అంతవరకు విశాలంగా ఉన్న రోడ్డు ఇందిరా పార్క్ వద్ద ఇరుకుగా మారడంతో ట్రాఫిక్ చిక్కులు తప్పడం లేదు. స్టీలు వంతన పైనుంచి వచ్చి వాహనాలు తోడు ఇందిరా పార్క్ సిగ్నల్ నుంచి వచ్చే వాహనాలు జతగావడంతో నిత్యం ఉదయం వేళలో ట్రాఫిక్ జామ్ సమస్య తలెత్తుతుంది. దీనికి తోడు ఇందిరా పార్క్ ఎదురుగా ఉన్న ఫంక్షన్ హాల్ లో ఏదైనా కార్యక్రమం జరిగితే వచ్చి పోయే వాహనాలతో ట్రాఫిక్ జామ్ తలెత్తుతుంది. రోడ్డు ఇరుకుగా మారడం, ఫంక్షన్ హాల్ లో నుంచి వచ్చే వాహనాలు రోడ్డులో కలుస్తున్నప్పుడు వాహనాలన్నీ నిలిచిపోయి ట్రాఫిక్ జామ్ సమస్య ఏర్పడుతుంది. దీనికి తోడు కుడి వైపు యూటర్న్ తీసుకొని వెళ్లే వాహనాలతో ఇబ్బంది తలుగుతుంది. మరోవైపు ట్యాంక్ బండ్ సమీపంలో మలుపు తిరిగే చోట రోడ్డు సరిగా లేకపోవడం వాహనాలు నెమ్మదిగా వెళ్లడానికి కారణం అవుతుంది.

# సెంట్రింగ్ కార్మికుల సంక్షేమానికి కృషి



సమావేశంలో మాట్లాడుతున్న మేకల సారంగపాణి తదితరులు

సికింద్రాబాద్, ఏప్రిల్ 8: సెంట్రింగ్ కార్మికుల సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తామని పలువురు నాయకులు పిలుపునిచ్చారు. వారాసిగూడలో సికింద్రాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు యాదగిరి అధ్యక్షతన నామాల గుండు బీఎన్ఆర్ గార్డెన్‌లో మంగళవారం సెంట్రింగ్ సంఘం సమావేశం నిర్వహించారు. అనంతరం నూతన కార్యాలయం ప్రారంభించారు. సెంట్రింగ్ కాంట్రాక్టర్లు, కార్మికులు వారి సంక్షేమానికి ఇబ్బందులు కష్టాలపై యాదగిరి మాట్లాడారు. సెంట్రింగ్ సంఘం కార్మికులంతా కలిసికట్టుగా ఉండాలన్నారు. ఐక్యమత్యంతో ఫ్యామిలీ మెంబర్స్ భవిష్యత్తు, పిల్లల భవిష్యత్తు కోసం తమ కార్మిక కార్మిక సెంట్రింగ్ సంఘం పనిచేస్తుందని చెప్పారు. ముఖ్య అతిథిగా కార్మిక సంఘం నాయకుడు కుంచాల ఏడుకొండలు, కుంచాల ఏడుకొండలు, మేకల సారంగపాణి, కనకట్ల హరి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నాగేశ్, అంజన్న, నర్సింగరావు, మల్లేశ్, అంబల రాజేశ్వరరావు, సతీశ్‌రాజ్, హనుమంతు ముదిరాజ్, ఇవి నరేశ్, అజయ్ నాయుడు సంఘం సభ్యులు కార్మికులు, హైదరాబాద్ సెంట్రింగ్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. వచ్చిన అతిథులందరినీ సెంట్రింగ్ అసోసియేషన్ వారు ఘనంగా సన్మానించారు. అలాగేసంఘం అధ్యక్షులు యాదగిరిని ఈ కార్యక్రమానికి సహకరించిన కాంట్రాక్టర్లను అందరిని సన్మానించారు.

## హుస్సేన్‌సాగర్‌లో దూకి మహిళ ఆత్మహత్యాయత్నం

### కాపాడిన పోలీసులు

బేగంపేట్, ఏప్రిల్ 8:హుస్సేన్‌సాగర్‌లో దూకి ఓ మహిళ ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించింది. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు డీఆర్‌ఎఫ్ బృందానికి సమాచారం ఇచ్చారు. దీంతో వెంటనే రంగంలో దిగిన డీఆర్‌ఎఫ్ సిబ్బంది ఆ మహిళను కాపాడారు. పోలీసులు తెలిపిన ప్రకారం.. బాలానగర్ రాజీవ్ గాంధీకాలనీకి చెందిన ఓ మహిళ(36) కుటుంబ కలహాల కారణంగా మనస్తాపం చెంది మంగళవారం హుస్సేన్‌సాగర్‌లో దూకి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించింది. సాగర్ నీటిలోకి దూకుతుండగా గమనించిన స్థానికులు హైడ్రా అధికారులకు ఫోన్ చేసి సమాచారం అందించారు. వెంటనే హైడ్రా డీఆర్‌ఎఫ్ సిబ్బంది హుస్సేన్ సాగర్‌లో దొరికిన మహిళను సురక్షితంగా బయటికి తీసుకువచ్చారు. అనంతరం కుటుంబసభ్యులతో మాట్లాడి ఆ మహిళను వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# సంక్లిష్ట స్థితిలో తల్లీబిడ్డలను కాపాడి

### గర్భిణికి తీవ్ర రక్తస్రావం


### శస్త్రచికిత్స చేసి ప్రసవం చేసిన డాక్టర్లు .. తల్లీబిడ్డ క్షేమం



తల్లీబిడ్డలకు వైద్య పరీక్షలు నిర్వహించిన సమయంలో ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆర్ఎంఓ, శస్త్ర చికిత్స నిర్వహించిన వైద్యుల బృందం

అమీర్‌పేట్, ఏప్రిల్ 8: వారం రోజుల్లో ప్రసవించనున్న ఓ మహిళ.. గర్భ సంచికి అతుక్కుని ఉండాల్సిన 'మాయా' విడిపోయిన పరిస్థితుల్లో తీవ్రరక్త స్రావం సమస్యతో అమీర్‌పేటలోని ప్రభుత్వ దవాఖానలో చేరింది. ప్రసవం తరువాత గర్భ సంచి నుంచి వేరుకావాల్సిన మాయ, ప్రసవానికి వారం రోజుల ముందే వేరుకావడంతో.. శిశువుతోపాటు తల్లికి కూడా ప్రాణాపాయం ఉన్నట్టు గ్రహించిన ఇక్కడి గైనిక్ వైద్య బృందం, కేవలం 8 నిమిషాల్లో అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించి తల్లితో పాటు శిశువు ప్రాణాలను కాపాడారు. వివరాలిలా ఉన్నాయి. బాలానగర్‌కు చెందిన నెలలు నిండిన గర్భిణి యాస్మిన్(23) ఈనెల 5వ తేదీ ఉదయం 10 గంటలకు అమీర్‌పేటలోని 50 పడకల సీహెచ్సీ(ప్రభుత్వ ఆసుపత్రి)కి చేరింది. అత్యవసర కేసుగా పరిగణిస్తూ, ఇక్కడి గైనిక్ బృందం యాస్మిన్‌ను ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించి, గర్భ సంచికి అతుక్కుని ఉండాల్సిన 'మాయ' విడిపోవడమే రక్త స్రావానికి కారణమనే విషయాన్ని గుర్తించి, వెంటనే శస్త్రచికిత్సకు సిద్ధమయ్యారు. మెరుగైన చికిత్స కోసం ఇక్కడి నుంచి నీలోఫర్ వంటి పెద్దాసుపత్రికి తరలించేంత సమయం కూడా లేకపోవడంతో, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మహ్మద్ రవూఫ్, ఆర్ఎంవో డాక్టర్ వినాయక్‌లు కూడా అనుమతించడంతో ఇక్కడి గైనిక్ బృందం ఆనస్థీషియా, పీడియాట్రిక్ విభాగం వైద్యులతో కలిసి కేవలం 8 నిమిషాల్లో శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి, తల్లితో పాటు శిశువును కాపాడారు. ప్రస్తుతం తల్లీబిడ్డలు పూర్తిగా కోలుకున్నారు. మంగళవారం ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆర్ఎంవోలు శస్త్రచికిత్స నిర్వహించిన వైద్యుల బృందంతో కలిసి తల్లీబిడ్డలను పరీక్షించిన అనంతరం వారు పూర్తి స్థాయిలో వసతులు లేకున్నా.. ధైర్యంతో శస్త్రచికిత్స నిర్వహించిన వైద్యుల బృందాన్ని అభినందించారు.

## ఘనంగా సాయిబాబా జయంతి



రెజిమెంటల్‌బజార్‌లో సాయిబాబా మండపంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు, కాంటెస్టెండ్ ఎమ్మెల్యే జి.నివేదిత, నిర్వాహకులు నందికంటి రవి తదితరులు

మారేడ్‌పల్లి, ఏప్రిల్ 8: మోండా డివిజన్ రెజిమెంటల్‌బజార్‌లో బాలగణపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు షిర్డి సాయి బాబా జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మూడు రోజుల పాటు జరిగిన సాయి బాబా జయంతి ఉత్సవాలు నేటితో ముగిశాయి. రెండు రోజుల పాటు భజనలు, కీర్తనలతో బాబాకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం సాయిబాబా మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు, కంటోన్మెంట్ బీఆర్ఎస్ కాంటెస్టెంట్ ఎమ్మెల్యే జి.నివేదిత, గోపాలపురం ఇన్‌స్పెక్టర్ నరేశ్, ఏసీపీ సుబ్బయ్య పాల్గొని బాబాకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యూత్ అసోసియేషన్ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు నిర్వాహకులు నందికంటి రవి, జ్ఞానేశ్వర్, సతీశ్, శంకర్, సాయి, సందీప్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహాన్ని పెట్టాలి



పూలే విగ్రహ సాధన దీక్షలో పాల్గొన్న కార్పొరేటర్ సునీత

అడ్డగుట్ట, ఏప్రిల్ 8: అసెంబ్లీ ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత అన్నారు. పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నాచౌక్ వద్ద ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో నిర్వహించిన పూలే విగ్రహ సాధన దీక్షలో మంగళవారం ఆమె పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్, బీజేపీ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం




నిరసనలో పాల్గొన్న మాస్‌లైన్ గ్రేటర్ కార్యదర్శి ఎం.హన్మేశ్, పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు ఎస్ఎల్ పద్మ తదితరులు

చిక్కడపల్లి, ఏప్రిల్ 8 : ఆర్ఎస్ఎస్, బీజేపీ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం అని మాస్‌లైన్ గ్రేటర్ కార్యదర్శి ఎం.హన్మేశ్, పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యుడు ఎస్ఎల్ పద్మ అన్నారు. సీపీఐ ఎమ్మెల్ మాస్‌లైన్ గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్ఎస్ఎస్ బీజేపీ కేంద్ర ప్రభుత్వ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ఆ పార్టీ ఆల్ ఇండియా కమిటీ నాయకులు పిలుపు మేరకు మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్యపార్క్ ముందు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాట్లాడుతూ దేశంలో ప్రజలందరూ అనేక సమస్యలపై పోరాడుతూ ఉంటే నరేంద్ర మోదీ ప్రభుత్వం మాత్రం మత ఉన్మాద, విద్వేషాలనే ప్రచారం చేస్తుందన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ అనుసరిస్తున్న ఈ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం, రైతులు, విద్యార్థులు, యువత, మహిళలు, మేధావులు, ఆదివాసీలు, దళితులు, అన్ని రకాల ప్రజలు వీటికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో మాస్ లైన్ గ్రేటర్ హైదరాబాద్ నాయకుడు వీ.ప్రవీణ్, పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు కేస్ ప్రదీప్, పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్, గ్రేటర్ అధ్యక్ష, కార్యదర్శులు రాకేశ్, హరీశ్, పీఓడబ్ల్యూ జిల్లా నాయకులు లక్ష్మీబాయి, పుష్ప, నిర్మల, పీవైఎల్ నాయకులు రవికుమార్, కృష్ణ,శ్రీనివాస్, టీయూసీఐ నాయకులు లింగం గౌడ్, నారాయణ, నల్లన్న, నిస్సార్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న సీఐ శ్రీనివాసులు

అడ్డగుట్ట, ఏప్రిల్ 8: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోవడం వల్లనే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని చిలకలగూడ ట్రాఫిక్ సీఐ సీహెచ్.శ్రీనివాసులు అన్నారు. మెట్టుగూడ ఆలుగడ్డ వారి వద్ద మైన డ్రైవింగ్ చేసే వారిపై ప్రత్యేక డ్రైవ్‌ను మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మైనర్లు వాహనాలు నడప రాదని ఆయన సూచించారు. 18 ఏండ్ల లోపు పిల్లలకు వాహనాలు ఇస్తే సదరు వాహన యజమాని రిజిస్ట్రేషన్‌ను రద్దు చేస్తామని ఆయన హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చునని తెలిపారు.

## కుష్టువ్యాధిపై అవగాహన కల్పించాలి



కుష్టువ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ముం దస్తు జాగ్రత్తతో కుష్టు వ్యాధిని నయం చేయవచ్చని ప్రభుత్వ కుష్టు వ్యాధి ట్రైనింగ్ సెంటర్(నల్లకుంట)ఎస్ఎంఓ డాక్టర్ సుజాత అన్నారు. మంగళవారం జరిగిన సమావేశంలో కుష్టు వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరుతూ తెలంగాణ ఆరోగ్య శాఖ డైరెక్టర్ బి. రవీంద్ర నాయక్‌ను ఎస్ఎంఓ డాక్టర్ సుజాత ఆధ్వర్యంలో సిబ్బందితో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. జె.ఎం.ఓ. డాక్టర్ సుష్మా లక్ష్మి, రాష్ట్ర ఎస్ ఎల్ఓ డాక్టర్ బి. జాన్‌బాబు, జీఎల్ సీటీసీ డాక్టర్లు పాల్గొన్నారు. *– కాచిగూడ, ఏప్రిల్ 8*

## ఎర్లీబర్డ్‌ను సద్వినియోగం చేసుకోండి



మారుతీదివాకర్, డీసీ

అంబర్‌పేట, ఏప్రిల్ 8: ప్రభుత్వం కల్పించిన ఎర్లీబర్డ్ ఆఫర్‌ను ఆస్తిపన్ను చెల్లించేవారు సద్వినియో గం చేసుకోవాలని జీహెచ్‌ఎంసీ అంబర్‌పేట సర్కిల్ డీసీ మారుతీదివాకర్ కోరారు. ఈ నెల 30 వ తేదీ లోపు ఈ ఆఫర్‌ను ఉపయోగించుకున్న వారికి 5 శాతం రిబేట్ లభిస్తుందని తెలిపారు. సర్కిల్ పరిధిలోని హిమాయత్‌నగర్, కాచిగూడ, నల్లకుంట, గోల్నాక, అంబర్‌పేట, బాగ్‌అంబర్‌పేట తదితర డివిజన్ల లో ఉన్న ఆస్తిపన్ను దారులకు ఇది మంచి అవకాశమన్నారు. సర్కిల్ ఎర్లీబర్డ్ లక్ష్యం రూ.29.23 కోట్లుగా ఉందని, ఈ నెల 7వ తేదీ వరకు రూ.4 కోట్లు వచ్చిందని వెల్లడించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నూతన బిల్డింగ్ బైలాస్ ముసాయిదాకు బోర్డు ఆమోదం

### బోర్‌వెల్స్ నిర్వహణ బాధ్యత బోర్డే చూసుకోవాలి

### వాడివేడిగా బోర్డు సమావేశం

కంటోన్మెంట్, ఏప్రిల్ 8: సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో 90 ఏండ్ల తర్వాత రూపొందించిన నూతన బిల్డింగ్ బైలాస్ ముసాయిదాకు బోర్డు ఆమోదం తెలిపి, కేంద్రం అనుమతికి పంపింది. కంటోన్మెంట్‌లో ప్రజలకు తాగునీటి సరఫరా సహా మౌలిక సదుపాయాల కల్పన బాధ్యత బోర్డుదేనని ఎమ్మెల్యే తేల్చేశారు.. బోర్డుకు రావాల్సిన నిధుల విషయంలో కేంద్రం, రాష్ట్రం అన్న బేధాలు అక్కర్లేదని, అవన్నీ ప్రజల సొమ్మేనని ఎంపీ స్పష్టం చేశారు.. ఆయా మార్గాల ద్వారా నిధులు రాబట్టుకుని, ప్రజలకు అవసరైన పనులు చేపట్టాలని బోర్డుకు సూచించారు. కంటోన్మెంట్ పరిధిలోని బోర్‌వెల్స్ నిర్వహణ బాధ్యత పూర్తిగా బోర్డే చూసుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎలివేటెడ్ కారిడార్‌ల ద్వారా బోర్డుకు దక్కే పరిహారంతో బోర్డు పరిధిలో మౌలిక సదుపాయాలు మెరుగుపర్చాలని ఎంపీ, ఎమ్మెల్యే సూచించారు. నిరుపయోగంగా మారిన నేతాజీ నగర్ ప్రభుత్వ పాఠశాల స్థలంలో శివమందిర్ ఏర్పాటును పరిశీలించాలని బోర్డు సభ్యురాలు నర్మద కోరారు. స్థూలంగా ఇదీ కంటోన్మెంట్ బోర్డు సమావేశం సారాంశం. కంటోన్మెంట్ బోర్డు అధ్యక్షుడు బ్రిగేడియర్ నంజుండేశ్వర ఆధ్వర్యంలో జరిగిన బోర్డు సాధారణ సమావేశంలో సీఈఓ మధుకర్ నాయక్, జాయింట్ సీఈఓ పల్లవి విజయవన్షీ, బోర్డు సభ్యురాలు భానుక నర్మదతో పాటు ప్రత్యేక ఆహ్వానితులుగా ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే శ్రీగణేశ్ పాల్గొన్నారు.

**బోర్డు నిర్ణయాలకు మేమూ బాధ్యులమే..**

– కంటోన్మెంట్ బోర్డు సమావేశాల్లో ఎంపీ, ఎమ్మెల్యేకు ఓటు హక్కు కల్పించాలని ఎమ్మెల్యే శ్రీగణేశ్ డిమాండ్ చేశారు.

– బోర్డులో తీసుకునే నిర్ణయాలకు ఎంపీ, ఎమ్మెల్యే కూడా బాధ్యులే కదా అన్నారు. గతంలో లాల్‌బజార్‌లోని గాంధీ కమ్యూనిటీ హాలును బోర్డు సభ్యులు డంపింగ్ యార్డుగా మార్చారని అన్నారు. ఓటింగ్‌లో లేకపోవడం వల్లే అప్పటి ఎమ్మెల్యే తనకు బాధ్యతలేదని తప్పించుకున్నారని పేర్కొన్నారు.

–తాను గతంలో కోరడంతోనే రక్షణ స్థలాల్లోని బస్తీలకు టాయిలెట్‌ల సదుపాయం అందుబాటులోకి తేవడాన్ని గుర్తు చేశారు.

— అక్రమ నిర్మాణాలకు నోటీసులు ఇవ్వడం తప్ప, చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యమేంటని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఏవైనా అభ్యంతరాలుంటే తనకు ప్రత్యేకంగా చెప్పాలని సీఈఓ పేర్కొనడనం గమనార్హం.

**ఏవైనా ప్రజల నిధులే : ఎంపీ**

కేంద్రం, రాష్ట్రం భేదం లేకుండా ఏ నిధులైనా ప్రజల సొమ్మేనంటూ శ్రీగణేశ్ పేర్కొడాన్ని ఎంపీ ఈటెల రాజేందర్ సమర్థించారు. కేంద్రం నుంచి రావాల్సిన సర్వీసు చార్జీల బకాయిలు, రాష్ట్రం నుంచి రావాల్సిన టీపీటీ బకాయిల వివరాలు తనకు ఇస్తే, ఫాలో అప్ చేస్తానని ఎంపీ అన్నారు.

## సమస్యల పరిష్కారానికి చర్యలు



దుర్గానగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్

గోల్నాక, ఏప్రిల్ 8 : స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు అం బర్‌పేట కార్పొరేటర్ విజయ్‌కుమార్ గౌడ్ తెలిపారు. మంగళవారం డివిజన్‌లోని దుర్గా నగర్‌లో ఆయన పర్యటించారు. స్థానికులను అడిగి సమస్యలు తెలుసుకున్నాడు. ముఖ్యంగా బస్తీలోని లో ప్రెషర్ మంచినీటి సరఫరాతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా... వెంటనే ఆమర సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు సంతోష్ చారి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE-CUM-FAMILY COURT: MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT : MALKAJGIRI**

O.S.No. 616 OF 2014

Between:
**M/s Kalyan Constructions,**
Rep. by its Managing Partner
**Sri. V.Murali Krishna S/o V.V.Raghavaiah,**
...... Plaintiff

And
**P. Narshimaha Reddy & Others**
... Defendants

To,
**D7 : P. CHANDRASHAKER REDDY S/o Late P.Narshima Reddy**, Aged: about 45 Years, R/o H-No 1-8-303/12/3, Plot No 80, Sindhi Colony, P.G.Road Secunderabad.
.....Defendants No 7

**NOTICE**

Please take notice that the Petitioner/Plaintiff in the above case as per the orders of the Hon'ble Court, the plaintiff has impleaded the Defendant No7, in OS No 616 Of 2014, pending before this Hon'ble court. The Hon'ble court was pleased to posted the above case on **28-04-2025** for your appearance or through your Advocate, if any in the said Court at **10:30 a.m.** if you fail to attend the above Court on the said date the matter will be decided in your absence.

**(BY ORDER OF THE COURT)**

**SUDHAKAR RAO, Advocate**
Flat No 201, II Floor, DMR GOVIND KUTIR 3-4-179, Lingampally, Kachiguda, Hyderabad. **Mobile No 9440317333**